


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక : 84 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ గురువారం 01 జనవరి 2026

# తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నంది

### -అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడి

### -ప్రతి కుటుంబం ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్ష

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నట్లు పేర్కొన్నారు.
అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కొత్త ఏడాది ప్రతి కుటుంబం ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 2026 సంవత్సరంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో తెలంగాణ వేగవంతమైన పురోగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2026 నూతన సంవత్సర వేడుకలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. నగరంలో వివిధ ప్రాంతాల్లో కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్రి 12 గంటల వరకు వినోద కార్యక్రమాలు నిర్వహించి 2026 సంవత్సరం రాగానే పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న తరుణంలో రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



# తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త...

### - పెండింగ్ బిల్లులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

- డిసెంబర్ నెలకు సంబంధించి రూ.713 కోట్లను విడుదల చేసిన ప్రభుత్వం

-పెండింగ్ బిల్లులు రూ.10 వేల కోట్లకు చేరడంతో ఆందోళన చేపట్టిన ఉద్యోగులు

-ఆగస్టు నుంచి ప్రతి నెల రూ.700 కోట్లు విడుదల చేస్తున్న ప్రభుత్వం



తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల్లో భాగంగా డిసెంబర్ నెలకు సంబంధించిన రూ.713 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఉద్యోగ సంఘాలతో కుదిరిన ఒప్పందం ప్రకారం, ప్రతి నెల రూ.700 కోట్లు విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆర్థిక శాఖాధికారులను ఈ నెల నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. గత కొన్నేళ్లుగా ఉద్యోగుల గ్రాట్యుటీ, జీపీఎఫ్, సరెండర్ లీవులు, అడ్వాన్సులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు పేరుకుపోవడంతో సుమారు రూ.10 వేల కోట్లకు చేరాయి. ఈ సమస్యపై ఉద్యోగ సంఘాలు జూన్ నెలలో ఆందోళన చేపట్టాయి. ప్రతి నెల రూ.700 కోట్లు చెల్లిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. మొదటి విడతగా జూన్ నెలాఖరులో రూ.183 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం, ఆగస్టు నుంచి ప్రతి నెల రూ.700 కోట్లు విడుదల చేస్తోంది.

# భారత్ అమ్ములపొదిలో మరో అస్త్రం 'ప్రళయ్'

### -వరుసగా రెండు మిసైల్స్ పరీక్ష విజయవంతం

### -150 నుంచి 500 కిలోమీటర్ల లక్ష్యాలను ఛేదించే సత్తా

### -డీఆర్డీవో శాస్త్రవేత్తలను అభినందించిన రాజ్‌నాథ్ సింగ్

### -త్వరలోనే సైన్యంలో చేరనున్న ప్రళయ్ క్షిపణులు

భారత రక్షణ రంగం మరో కీలక మైలురాయిని చేరుకుంది. బుధవారం ఒడిశా తీరంలో ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'ప్రళయ్'ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఒకే లాంచర్ నుంచి రెండు క్షిపణులను స్వల్ప వ్యవధిలో ప్రయోగించి వాటి సామర్థ్యాన్ని విజయవంతంగా పరిశీలించారు. యూజర్ ఎవాల్యుయేషన్ ట్రయల్స్‌లో భాగంగా ఈ పరీక్షలు నిర్వహించినట్లు రక్షణ శాఖ వెల్లడించింది. బుధవారం ఉదయం 10:30 గంటల సమయంలో రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ ప్రయోగం జరిగింది. ప్రయోగించిన రెండు క్షిపణులు నిర్దేశిత మార్గంలో ప్రయాణించి, లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించాయని అధికారులు తెలిపారు. చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లో మోహరించిన ట్రాకింగ్ సెన్సార్ల ద్వారా క్షిపణి పనితీరును ధృవీకరించుకున్నారు. డీఆర్డీవో సీనియర్ శాస్త్రవేత్తలు, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ ఉన్నతాధికారులు ఈ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. 'ప్రళయ్' క్షిపణి 150 నుంచి 500 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు.

ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన సాలిడ్ ప్రొపెల్లెంట్ క్వాసీ-బాలిస్టిక్ మిసైల్. అత్యాధునిక నావిగేషన్, గైడెన్స్ వ్యవస్థలతో పనిచేసే ఈ క్షిపణి.. వివిధ రకాల వార్‌హెడ్‌లను మోసుకెళ్తూ శత్రువుల స్థావరాలపై విరుచుకుపడగలదు. హైదరాబాద్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్ తో పాటు పలు డీఆర్డీవో ల్యాబ్స్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి సంస్థల సహకారంతో దీనిని అభివృద్ధి చేశారు. ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. సాల్వో లాంచ్ విజయవంతం కావడంతో క్షిపణి విశ్వసనీయత నిరూపితమైందని ఆయన పేర్కొన్నారు. ఈ విజయంపై డీఆర్డీవో చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ మాట్లాడుతూ.. త్వరలోనే ఈ క్షిపణి వ్యవస్థను సైన్యంలోకి ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశలో ఉన్నాయని తెలిపారు.



# ఎవరూ మద్యం తాగి వాహనం నడపవద్దు

### -పరీక్షలలో 35 మార్కులు వస్తే గట్టెక్కినట్లేనని వ్యాఖ్య

### -డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మాత్రం ఔట్ అయినట్లేనని వెల్లడి

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ సీపీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా ఒక ట్వీట్ చేశారు. "నూతన సంవత్సర వేడుకలకు ఇది నా చివరి సందేశం" అంటూ ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడపవద్దని ఆయన సూచించారు. ఈ మేరకు ఆయన ఒక ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈరోజు ఫెయిల్ కావడానికి ప్రయత్నించండని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ మీరు పాస్ అయితే చంచల్‌గూడ జైలుకు పంపించబడతారని, అక్కడ ఉచిత భోజనం ఉంటుందని ఆయన వ్యంగ్యంగా అన్నారు.
విద్యా పరీక్షలలో 35 మార్కులు వస్తే ఉత్తీరు?లైనట్లేనని, కానీ డ్రంక్ అండ్



డ్రైవ్ మీటర్‌లో 35 (బీఏసీ) దాటితే మాత్రం అనర్హులవుతారని ఆయన పేర్కొన్నారు. పరీక్షలలో ఫెయిలైతే ఏడాది మాత్రమే నష్టపోతామని, కానీ రోడ్డు మీద తేడా కొడితే జీవితం ఆగమవుతుందని ఆయన సున్నితంగా హెచ్చరించారు. అందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
మన రోడ్లు రక్తసిక్తం కావడానికి తాము అంగీకరించేది లేదని ఆయన తేల్చి చెప్పారు. యువత బాధ్యత కంటే మద్యం ఎక్కువ అని భావిస్తే, చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన అన్నారు. నూతన సంవత్సర బహుమతిగా ఆసుపత్రి బిల్లులు చెల్లించడం లేదా ఎఫ్ఐఆర్ నమోదు చేయించుకోవడం కాకుండా, సురక్షితంగా ఇంటికి వెళ్లడం మంచిదని ఆయన సూచించారు. తాగి వాహనం నడపడాన్ని హైదరాబాద్ పోలీసులు ఏమాత్రం సహించరని ఆయన స్పష్టం చేశారు

# చైనాకు షాకిచ్చిన భారత్.. స్టీల్ దిగుమతులపై పన్ను

### -చైనా నుంచి దిగుమతయ్యే చౌక ఉత్పత్తులే టార్గెట్

### -కొన్ని రకాల స్టీల్ ఉత్పత్తులపై 12 శాతం టారిఫ్ విధించిన కేంద్రం



స్టీలు ఉత్పత్తిలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్న భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. స్టీలు దిగుమతులపై పన్ను విధిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. చైనా నుంచి దిగుమతి అవుతున్న చౌక స్టీలు ఉత్పత్తులే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి.. ముఖ్యంగా చైనా నుంచి దిగుమతి అవుతున్న పలు చౌక స్టీలు ఉత్పత్తులపై 12 శాతం పన్ను విధించింది. స్టెయిన్‌లెస్ స్టీల్ వంటి ప్రత్యేక ఉక్కు ఉత్పత్తులకు కూడా ఇది వర్తిస్తుంది. దేశీయంగా ఉక్కు తయారీదారుల ప్రయోజనాలను కాపాడేందుకు తీసుకున్న ఈ నిర్ణయంతో చైనాకు షాక్ తగలనుంది.

2

# పరిశుభ్రతలో నగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యం

హైదరాబాద్ నగరంలో కొందరు ఆస్తి పన్నును తక్కువగా చెల్లిస్తున్నట్లు గుర్తించామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర?న్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆస్తి పన్ను వసూళ్లపై భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. రానున్న 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఏకంగా రూ.3,000 కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కరన్ బుధవారం ప్రకటించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు ఇప్పటికే రూ.1,512 కోట్లు వసూలు చేశామని, ఇది గత ఏడాదితో పోలిస్తే 8 శాతం అధికమని ఆయన వెల్లడించారు.
నగరంలో ఇటీవల నిర్వహించిన జీఐఎస్ ఆధారిత సర్వేలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని కమిషనర్ తెలిపారు. ఈ సర్వేలో 1.02 లక్షలకు పైగా ఆస్తులు పన్ను పరిధిలో లేవని లేదా తక్కువ పన్ను చెల్లిస్తున్నాయని గుర్తించినట్లు వివరించారు. ఈ ఆస్తుల ద్వారా అదనంగా రూ.500 కోట్ల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉందని, ఈ అంచనాలతోనే వచ్చే ఏడాది లక్ష్యాన్ని పెంచినట్లు పేర్కొన్నారు. అదే సమయంలో, ఆస్తి పన్ను బకాయిలు పేరుకుపోయిన వారికి జీహెచ్ఎంసీ 'వన్-టైమ్ సెటిల్మెంట్' (ఓటీఎస్) పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద, పేరుకుపోయిన వడ్డీలో 10% మొత్తాన్ని అసలుతో పాటు ఒకేసారి చెల్లిస్తే, మిగిలిన 90% వడ్డీని మాఫీ చేయనున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోకి కొత్తగా వచ్చిన పట్టణ స్థానిక సంస్థలకు కూడా ఈ ఓటీఎస్ వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు.
గత ఆర్థిక సంవత్సరంలో జీహెచ్ఎంసీ చరిత్రలోనే తొలిసారిగా రూ.2,000 కోట్ల మైలురాయిని దాటి రికార్డు స్థాయిలో పన్ను వసూలు చేసింది. పెరిగిన ఆదాయంతో నగరంలో రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల పనులను మరింత వేగవంతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.
పరిశుభ్రతలో నగరాన్ని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా 2026లో కృషి చేస్తామని ఆయన అన్నారు. 2025 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో జీహెచ్ఎంసీ ఆరో ర్యాంకును సాధించిందని గుర్తు చేశారు.
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2 వేల కిలోమీటర్ల వరకు విస్తరించిందని అన్నారు. వార్డులు కూడా 150 నుంచి 300కు పెరిగాయని జీహెచ్ఎంసీ కమిషనర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పారిశుధ్యంపై 300 వార్డుల్లో నిరంతరం ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోందని తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.3 వేల కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.
జీఐఎస్ సర్వే ద్వారా 14 లక్షల ప్రాపర్టీలను సర్వే చేసినట్లు పేర్కొన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే నగర పౌరులు తమ ఆస్తి పన్నును నేరుగా జీహెచ్ఎంసీ వెబ్ సైట్, యాప్ ద్వారా చెల్లించవచ్చని సూచించారు. హైదరాబాద్ నగరంలో రవాణా సదుపాయం మరింత మెరుగుపర్చేందుకు పెండింగ్‌లో ఉన్న ఫ్లైఓవర్లను ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని అన్నారు.



# ఆర్యవైశ్యులందరూ రాజకీయంగా ఎదగాలి.

## -ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- ఆర్యవైశ్య సోదరులు వ్యాపార రంగంతో పాటురాజకీయంగా ఎదగాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ మందమల్లమ్మ చౌరస్తాలోని లక్ష్మి కన్వెన్షన్ లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆత్మీయ సమావేశం, 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అన్నివిధాలా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అండగా నిలుస్తుందని అన్నారు. గతంలో తాను మలక్ పేట ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు ఆర్ కే పురంలో అష్టలక్ష్మి దేవాలయంకు సంపూర? సహకారం అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు పేదలకు అన్నదానంతో పాటు ధానధర్మాలు మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆయన కొనియాడారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో పోటీ చేసే ఆర్యవైశ్యులకు టికెట్ల కేటాయింపులో తనవంతు సహకారం అందిస్తానని ఆయన అన్నారు. అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్య సోదరులు



మున్సిపల్, జిహెచ్ఎంసి, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో పోటీచేసి విజయం సాధించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ఆర్యవైశ్యులకు ఆర్యవైశ్య మహాసభ అండగా ఉంటుందని, పార్టీలకు అతీతంగా ఏ పార్టీ నుండి పోటీ చేసిన వారికి ఆర్యవైశ్య మహాసభ అండగా ఉంటుందన్నారు. టికెట్ కోసం ప్రయత్నించేవారు సమాచారమిస్తే తాను వారికి సహకరిస్తానని ఏ పార్టీ నుండైనా వారికి టికెట్టు ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అంతకు ముందు జనవరి 11న వరంగల్లు లో నిర్వహించ తలపెట్టిన ఓసి జేఏసీ సింహ గర్జన వాల్ పోస్టర్ ను అమర వాది లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ గణేష్ గుప్తా, పొలిటికల్ చైర్మన్ చింతల రవికుమార్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉప్పల శారద, ఈసీ నెంబర్ పసునూరి శ్రీనివాస్ గుప్తా, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సురేష్ గుప్తా, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బిల్లకంటి కిరణ్ కుమార్ గు ప్తా, రాష్ట్ర నాయకులు ఆగీరు వెంకటేష్, కొండ్లె మల్లికార్జున్, సామ్రాజ్యలక్ష్మి, కాచం సత్యనారాయణ, సురేష్ లక్ష్మణ్, రమేష్, అర్థం లక్ష్మయ్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కె సి బి గురుకుల (ఎలైట్ అకాడెమీ)లో ఫుడ్ ఫెస్టివల్



అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్: ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలోనీ కె సి బి గురుకుల (ఎలైట్ అకాడెమీ) లో బుధవారం పోషణ ఆహార ఉత్సవం లో భాగంగా విద్యార్థులు ఇంటి దగ్గర తయారు చేసిన దాదాపు 20 రకాల రుచికరమైన వంటకాలను గులాబ్ జామ్, బ్రెడ్ పకోడా ,చికెన్ పకోడా, మంచూరియా, ఆలూ బోండా, పానీ పూరి, మిర్చి బజ్జి, సర్వపిండి, క్యారెట్ హల్వా, క్రీ పఫ్ వివిధ రకాల వడాలు, ఫ్రైడ్ చెన్నాస్, పులిహోర, మరియు ఐస్ క్రీమ్ లాంటి వంటకాలను పోషణ ఆహారోత్సవ ప్రదర్శన లో బాగంగా ప్రదర్శించారు. ప్రిన్సిపల్, కరస్పాండెంట్ ,డైరెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కొనుగోలు చేశారు.



ఘుమఘుమలాండే వాసనతో, విభిన్నమైన రుచులతో సందడిగా మారింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నివేదిత , కరస్పాండెంట్ పద్మావతి, డైరెక్టర్ ఈశ్వర్ చరణ్ మాట్లాడుతు ఫుడ్ ఫెస్టివల్స్ గురించి ముఖ్యంగా తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో స్థానిక వంటకాలు సాంప్రదాయ రుచులను మా మొదటి తరగతి నుండి ఎనిమిదవ తరగతి విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు అని తెలియజేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం గురించి అవగాహన కోసం పోషణ ఆహార ఉత్సవం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ నివేదిత, కరస్పాండెంట్ పద్మావతి డైరెక్టర్ ఈశ్వర చరణ్ ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.



## బడి పిల్లల నూతన సంవత్సర స్వాగత వేడుకలు...



అక్షరవిజేత మామడ: మండలం లోని పొన్కల్ ఉన్నత పాఠశాల విద్యార్థినివిద్యార్థులు 2025 కు వీడ్కోలు పలుకుతూ 2026 ఆంగ్ల నూతన సంవత్సరనికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవింద్ కుమార్,ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు.

# విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి

### ఎన్ఆర్ ఐ సత్యదీర్ రెడ్డి బిసన్-లక్ష్మీపల్లి విద్యార్థులకు రాత పుస్తకాలను పంపిణీ చేసిన ఎన్ఆర్ఐ బృందం

అక్షర విజేత దేవరకద్ర : - విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్ట పడి చదువుకోవాలని ఎన్ఆర్ఐ సత్యధీర్ రెడ్డి బిసన్ సూచించారు. దేవరకద్ర మండల పరిధిలోని లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు బుధవారం సత్యదీర్ రెడ్డి నేత ృత్వంలోని లాకి, అచ్యుత్, సేథ్, , హెన్రీ,కార్తీక్, లూయిస్ ల ఎన్ ఆర్ ఐ బ ృందం విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యదీర్ రెడ్డి బిసన్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో, ఏకాగ్రతతో చదువుకొని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. చిన్నతనం నుంచే క్రమ శిక్షణ ను పెంపొందించుకోవాలి కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని విధాలుగా చేయూత అందిస్తామని అన్నారు. పాఠశాల ఇంచార్జి హెచ్ యం, పిఆర్ టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ అభ్యర్థన




మేరకు విద్యార్థులకు సురక్షితమైన తాగునీటి సౌకర్యార్థం పాఠశాలలో ఆర్ ఓ ఆర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు, హరీష్ రెడ్డి, పూరి?మా, రమాదేవి, కనుకదుర్గా ఆలయ ధర్మకర్త ప్రతాప్ రెడ్డి, ఉన్నత పాఠశాల హెచ్ యం కెకె శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ఇంచార్జి హెచ్ యం అశ్విని చంద్రశేఖర్, ఉపాధ్యాయులు మురళీధర్, శంకర్, నాగేశ్వర్ రెడ్డి, విజయ లక్ష్మీ, వెంకట్రాములు, మహేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## నూతన సర్పంచ్,ఉపసర్పంచులకు సన్మాన కార్యక్రమం..

అక్షరవిజేత మామడ: మండలం లోని ఇరవై ఏడు గ్రామ పంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ ఉపసర్పంచ్ లకు మండలకేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో అధికారులు పరిచయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమం లో ఎంపీడీఓ సుశీల్ రెడ్డి తో పాటు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీ సర్కిల్ గా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- తుర్కయంజాల్ మున్సిపాలిటీ సర్కిల్ గా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి అఖిలపక్ష నేతలు వినతిపత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా లోని తుర్కయంజాల్ మున్సిపాలిటిని సర్కిల్ గా ఏర్పాటు చేయాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ మొత్తాన్ని ఎల్బీనగర్ జోన్ లో కలిపి నాలుగు డివిజన్ లుగా ఏర్పాటు చేయాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి కి తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో అఖిలపక్షం నాయకులు బుధవారం వినతి పత్రం ఇవ్వడం అందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్ తో పాటు అఖిలపక్ష నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో గాయపడిన యువకుడు మృతి...



అక్షరవిజేత మామడ: మండలం లోని కొరిటికల్ గ్రామనికి చెందిన మేక రఘు (36) గత మూడు రోజులక్రితం వెనుక నుండి కారు ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయమై నిజామాబాద్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మ ృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ అందరితోనూ కలుపుగోలుగా ఉండే రఘు తమ మధ్యనుండి అకస్మాత్తుగా విధి దూరం చేయడాన్ని జీరి?ంచుకోలేక బంధుమిత్రుల రోదనలు మిన్నంటాయి.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి.

### -గజ్వేల్ ఏసిపి నరసింహులు



అక్షర విజేత గజ్వేల్:
గజ్వేల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కాసుల ఉమ్మారెడ్డి 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని బుధవారం రోజు పదవి విరమణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి ఆధ్వర్యంలో గజ్వేల్ పిఎన్ఆర్ గార్డెన్ లో వీడ్కోల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా విధులు నిర్వహించి ఆరోగ్యంగా రిటైర్ అవుతున్న ఉమ్మారెడ్డిని అభినందించి వారి యొక్క కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని కొనియాడారు. తెలిపారు.పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక రాత్రనక పండగల సమయంలో భార్యా పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు.పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ ఉమ్మారెడ్డి నిర్వహించిన విధుల గురించి ఉమ్మారెడ్డి పోలీస్ శాఖలో అందించిన సేవలు గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఉమ్మారెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ పోరాటం

### - ఘనంగా ఎస్ఎఫ్ఐ 56వ ఆవిరావీ దినోత్సవ వేడుకలు

### - జెండా ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్.

అక్షర విజేత, చేవెళ్ల.
విద్యార్థి పోరాటాల వేగుచుక్కగా నిలిచిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 56వ ఆవిరావే దినోత్సవ వేడుకలు మొయినాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఎస్ఎఫ్ఐ ఆవిరావేన్ని స్మరిస్తూ విప్లవ వీరుడు భగత్సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జెండాను రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ 1970 సంవత్సరంలో కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో 'అధ్యయనం- పోరాటం' నినాదంతో ప్రారంభమైందన్నారు. నేడు దేశవ్యాప్తం గా 30 లక్షల సభ్యత్వంతో అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందన్నారు. దేశంలో చదువుతున్న ప్రతి విద్యార్థికీ నాణ్యమైన, శాస్త్రీయమైన, ఉచిత విద్య అందాలనే లక్ష్యంతో ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద బీజేపీ ప్రభుత్వం విద్యార్థులకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తూ అశాస్త్రీయమైన, చరిత్రను వక్రీకరించే విద్యను ప్రవేశపెడుతోందని తీవ్రంగా విమర్శించారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండేండ్లు గడిచినా విద్యాశాఖకు మంత్రి నియమించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్రానికి పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించి, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని




ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్ , ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ అధ్యక్ష కార్యదర్శులు , రేశ్వంత్,చరణ్ గౌడ్, ఉపాధ్యక్షులు , ఎండి. ఇరానే, చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు, ఇరానే, మాల చందు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండలం తపస్ కార్యవర్గ సమావేశం

అక్షర విజేత నారాయణపేట జిల్లా /ఊట్కూర్
ఊట్కూర్ మండల తపస్ కార్యవర్గ సమావేశం అధ్యక్షులు కుంటిమారి కృష? ఆధ్వర్యంలో స్థానిక సిపిఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ఆడిట్ కమిటి కో కన్వీనర్ గుంపు బాల్ రాజ్ , తపస్ నారాయణపేట పూర్వ అధ్యక్షులు షేర్ కృషా?రెడ్డి నూతన అధ్యక్షులు నరసింహ లు మాట్లాడుతూ మిగతా ఉపాధ్యాయ సంఘాల కన్నా తపస్ విభిన్నమైనదని తపస్ కేవలం ఉపాధ్యాయుల సమస్యల పట్ల మాత్రమే కాకుండా విద్యార్థులలో జాతీయ భావాలు పెంపొందిస్తూ భారతదేశం అని విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో తపస్ నిరంతరం పని చేస్తుందని కొనియాడారు, తపస్ నిరంతరం ఉపాధ్యాయ సమస్యల పట్ల పోరాటం చేస్తున్న విధానాన్ని చూసి జిల్లాలోని ఉపాధ్యాయులంతా తమకు ఏ సమస్య వచ్చినా తపస్ మాత్రమే పరిష్కరించగలదనే స్థాయికి తపస్ ఎదగడం అభినందనీయమని కొనిఆడారు.
ఈ కార్యక్రమంలో తపస్ నూతన మండల శాఖను ఏకగ్రీవంగా ప్రకటించారు.
మండల అధ్యక్షులుగా కుంటిమారి కృష?,
ప్రధాన కార్యదర్శి గా గోపాల్,
గౌరవ అధ్యక్షులు గా రాంచంద్రయ్య ,
కోశాధికారిగా రమేష్ ,
మండల సమన్వయ కర్తలు గా రవీందర్ నాయక్ ,
మండల ఉపాధ్యక్షులుగా తిరుపతి నాయక్ , ప్రతిభ



, శిరీష,
మండల మహిళా కార్యదర్శులుగా కల్పన ,
వసుంధర
మండల సహకార్యదర్శులుగా
వీర మహేందర్ , మహేష్ ,
చిన్నపొర్ల కాంప్లెక్స్ సెక్రటరీ గా కేశవులు, మహిళా ప్రముఖ్ గా అనిత
ఊట్కూర్ కాంప్లెక్స్ సెక్రటరీ గా నర్సిములు
మహిళా ప్రముఖ్ గా సుజాత
పెద్దజట్రం కాంప్లెక్స్ సెక్రటరీ గా కృష?,
మహిళా ప్రముఖ్ గా కావ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
ఈ సందరరేగా మండల శాఖ తరపున జిల్లా నూతన అధ్యక్ష , కార్యదర్శులు నరసింహా, రవీందర్ లను
విద్యా వ్యవస్థ లో ఉపాధ్యాయులకు మండల వనరుల కేంద్రానికి వారధులుగా ఉండే మండల ఎంఐఎస్ సరస్వతీ, కంప్యూటర్ ఆపరేటర్ హస్మత్ లను
మండల సీఆర్పీ లు రాజశేఖర్ గౌడ్ , భీమన్న , మహేష్ లను సన్మానించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా సమన్వయ కర్త నర్సింగప్ప, బిజేవైయం జిల్లా అధ్యక్షులు భరత్ , గ్రామ ఉపసర్పంచ్ రమేష్ , మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి ,కోశాధికారి కిషోర్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ , జిల్లా నాయకులు మరళీధర్ , విజయలక్ష్మి, జయశ్రీ , వెంకట్ రెడ్డి , రవికుమార్ , రవీందర్ , మండల నాయకులు భాస్కర్ , బన్నేష్ , పృథ్వి రాజ్, అశోక్ కుమార్, ప్రవీణ్ ,కరుణ ప్రసాద్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు..

# అప్పంపల్లి సర్పంచ్‌కు ఘన సన్మానం

అక్షర విజేత దేవరకద్ర : - దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామనికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ తరపున గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ నెల్లిస్వర?మ్మ, నెల్లిమనోహర్ రెడ్డినిని బుధవారం తన నివాసంలో దాసరిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.



# బిజెపితో నే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### -గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి పటిష్టతకు కృషి చేయాలి

### -నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
పెద్ద శంకరంపేట్.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని . గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి పరిస్థితి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆరేపల్లి గ్రామం మాజీ సర్పంచ్ శంకర్రావు తో పాటు దాదాపు 20 మందికి పైగా మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్. మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు బిజెపి నాయకులు కార్యకర్తలు వివరించాలన్నారు. బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలు విజయ్ వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందరరేగా ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వార్డ్ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. ప్రధాన కార్యదర్శి కృష?. బీజేవైఎం అధ్యక్షుడు బొగుడాల కృష?. నాయకులు సుధాకర్ అనిల్. అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో బిఆర్.ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి

కోయిల్ సాగర్ గ్రామ సర్పంచ్ చంద్రప్ప
అక్షర విజేత దేవరకద్ర : - దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. దేవరకద్ర మండల పరిధిలోని కోయిల్ సాగర్ గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నుంచి ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందిన సర్పంచ్ చంద్రప్ప ఎమ్మెల్యే జిఎంఆర్ నివాసంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే జిఎంఆర్ చంద్రప్పను కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.



# ఆత్మకూరు ఎం మండలంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### - గైరాజరైన ఎంపీడీవో కు షోకాజ్ నోటీసులు.



అక్షర విజేత,యాదాద్రి భువనగిరి :
ఆత్మకూరు మండలంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా పర్యటించి, ప్రభుత్వ కార్యాలయాల్లో పనితీరును సమీక్షించారు. ఈ సందరరేగా ఎంపీడీఓ రాములు నాయక్ విధులకు అనధికారంగా గైర్హాజరైనట్లు గుర్తించి, ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న సర్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమగ్ర రివ్యూ నిర్వహించారు. ఇప్పటివరకు ఎన్ని గ్రామాల్లో ఈ ప్రక్రియ పూర్తయిందని అధికారులను ప్రశ్నించారు. జిపిఓలు, బీఎల్వోలు సమన్వయంతో పని చేసి సర్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన విద్యార్థులను గమనించిన జిల్లా కలెక్టర్ ఎందుకు వచ్చారు అని అడగగా, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చామని వారు తెలిపారు. స్పందించిన జిల్లా కలెక్టర్, విద్యార్థులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు. స్థానిక ఎంఈఓతో సమన్వయం చేసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక రోజు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి, అక్కడే విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని తహసీల్దార్ కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు.

# బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ గ్యార జగన్ వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక.

### -రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాచాటాలి.

### -ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
మంచాల మండలం మంచాల గ్రామానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా జోనల్ ఇంచార్జ్ గ్యార జగన్ తన అనుచరులు నాయకులు కార్యకర్తలు వివిధ పార్టీలకు చెందిన నాయకులు దాదాపు 60 మంది మంచాల మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎద్మ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీలో చేరిన గ్యార జగన్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరాం అన్నారు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తాం అని అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేలా ప్రతి నాయకుడు ప్రతీ కార్యకర్త కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్, ఉపసర్పంచ్ పందుల లింగంగౌడ్, మంచాల గ్రామశాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు గడ్డం మల్లయ్య ఏర్పుల అశోక్, చేతల్ల ఈశ్వర్, గ్యార జంగయ్య, గడ్డం పాండు, చంగరిగల్లా సురేష్ గ్యార దేవదాసు చేతల్ల జంగయ్య మహేష్ గడ్డం ఉదయ్ కుమార్ గ్యార శరత్, అరుణ్, చంద్ర, ఏర్పుల నాని, గడ్డం భారత్, కళ్యాణ్, ఏర్పుల అంజయ్య, అనంగారి శ్రీకాంత్, గడ్డం సాయిరాం, గణేష్, జగదీష్, రత్న, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఐ మౌనిక క్రాంతి రెడ్డి అమెరికా అభినందనలతో పెద్ద రాజమూర్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

అక్షర విజేత దేవరకద్ర : - దేవరకద్ర మండల పరిధిలోని ఎంపీ యుపిఎస్ పెద్ద రాజమూర్ పాఠశాలల్లో విద్యార్థులు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారని పాఠశాల హెచ్ఎం డి .కవిత, ఉపాధ్యాయులు కె శంకర్ తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మౌనిక క్రాంతి రెడ్డి, ఎన్ఆర్ఐ అమెరికా వారి అభినందనలతో పంపిణీ చేసిన కేక్ ను ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా మౌనిక క్రాంతి రెడ్డికి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు, 2025 సంవత్సరాన్ని ముగింపును తెలిజేస్తూ నూతన సంవత్సరంలో అందరికీ శుభం జరగాలని, ముఖ్యంగా విద్యార్థులకు మరొకసారి అడ్వాన్సుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి కవిత, ఉపాధ్యాయుడు కే శంకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ అడ్డుకుంటం

## - రిజర్వాయర్ వద్దుంటూ అఖిల పక్షం మహాధర్నా

అక్షర విజేత:ఏదుల ఏదుల మండలానికి చెందిన గొల్లపల్లి, చీర్కపల్లి, చెన్నారం గ్రామాల రైతులు రిజర్వాయర్ కి వ్యతిరేకంగా అఖిలపక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేపట్టారు.అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ఏదుల వీరాంజనేయ స్వామి రిజర్వాయర్ ప్రాజెక్ట్ అందుబాటులో ఉంది.డి5 కాలువలు 100ఫీట్ల దూరంలో, డి 8కెనాల్ ని ఆనుకొని ఉన్నాయి. కొంచెం ముందుకు తూము ద్వారా లింకు కలిపితే ఘనపూర్ కెనాల్,బుద్ధారం కెనాల్,కు నీళ్లు ఇవ్వవచ్చు.ఇంత మంచి రిజర్వాయర్ పెట్టుకొని భూములు పోయే పనులు ఎందుకు చేస్తున్నారు.ఎమ్మెల్యే వచ్చిన తర్వాత గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ను ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర?యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ రిజర్వాయర్ పెడితే మూడు గ్రామాల రైతుల రైతులువి దాదాపు 1200 ఎకరాలు కోల్పోయే అవకాశం ఉంది. కెసిఆర్ గారు మాజీ మంత్రినిరంజన్ రెడ్డి గారు ఈ నష్టం వాటిల్లకుండా ఆలోచించి ఏదుల రిజర్వాయర్ తూము ఓ టి పెట్టడంతో వేల ఎకరాలకు నీళ్లు పారించడం జరిగింది. అదేవిధంగా కొల్లాపూర్ నియోజకవర్గం లోని కోడేరు మరియు పాన్ గల్ మండలంలోని గ్రామాలకు, వనపర్తి నియోజకవర్గం లోని గోపాల్ పేట్, ఘణపూర్ రిజర్వాయర్ బుద్ధారం బ్రాంచ్ కాలువలు నీళ్లు పారుతాయి. ఇక్కడ రైతులకు భూములు చాలా తక్కువగా పోతాయి, అవి ఇవ్వడం కోసం మూడు గ్రామాల రైతులు సిద్ధం. గొల్లపల్లి రిజర్వాయర్ తో ఎక్కువ మొత్తంలో నష్టం వాటిల్లుతుంది దీనిని వ్యతిరేకిస్తున్నమని అన్నారు రైతులు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్లు దొడ్ల ఇందిర, దొడ్ల రాములు,విజయ్ మోహన్, అబ్దుల్



మహమూద్ కళ్యాణ్ ప్రసన్న, గొల్లపల్లి మాజీ సర్పంచ్ సునీల్ కుమార్, రమేష్ యాదవ్, అఖిలపక్ష నాయకులు అర్జున్ రావు,జానయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, జీరాములు,తలారి కురుమయ్య, జెట్టి రాములు, గొల్ల బుడ్డయ్య,చంద్రకళ, రేణుక, అజయ్, గడ్డి గోపుల కురుమయ్య, గడ్డి గోపుల మహేష్, దొడ్ల నాగరాజు, సుబ్బా రెడ్డి, ఉత్తరెడ్డి,దొడ్ల స్వామి, బంకల, కళ్యాణ్, స్వామి, ఉప్పరి వెంకటయ్య, నితీష్ పానుగంటి తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ దారులకు ఒకరోజు ముందే పెన్షన్ పంపిణీ

## -అధికారులతో పాటు పాల్గొన్న టిడిపి అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్....

పత్తికొండ డిసెంబర్..31పత్తికొండ:రాష్ట్ర కూటమి ప్రభుత్వం జనవరి ఒకటో తేదీన దృష్టిలో పెట్టుకొని ఒకరోజు ముందుగానే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని పంపిణీ చేసిందని నలకదొడ్డి టిడిపి గ్రామ అధ్యక్షుడు బతిన రాజశేఖర్ అన్నారు.ఎమ్మెల్యే కెఈ.శ్యామ్ కుమార్,టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ ఆదేశాల మేరకు బుధవారం పత్తికొండ మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో గ్రామ పంచాయతీ అధికారులతో కలిసి పెన్షన్ కార్యక్రమంలో బత్తిన రాజశేఖర్ పాల్గొని పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేశారు.ఈసందర్భంగా పెన్షన్ దారుల కలలో ఆనందాన్ని చూసామని అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడాక ప్రభుత్వ సంక్షేమ పథకాలను పకడ్బందిగా అమలు చేయడంలో ముందుకు దూసుకెళ్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ దివ్య,అగ్రికల్చర్ భార్గవి,రోజా రాణి,తెలుగుదేశం పార్టీ నాయకులు రఘు పులిశేఖర్. శేఖర్, దశరధ్. రామాంజనేయులు, శ్రీనివాసులు, ఏరిస్వామి, రామలింగప్ప,నరసప్ప,సురేంద్ర,దేవేంద్ర,కార్యకర్తలు పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపు కోవాలి.

## - రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు

రేపల్లె రాబోయే నూతన సంవత్సరశీ సందర్భముగా డిసెంబర్ 31 రాత్రి 12 గం,, ల వరకు వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రేపల్లె డి.ఎస్.పి ఆవుల శ్రీనివాసరావు కోరారు. బహిరంగ ప్రదేశాలలో.మద్యం సేవించినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడును. రేపల్లె సబ్ డివిజన్ లోని ముఖ్యమైన ప్రదేశాలు, కూడళ్ల వద్ద పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. బాణాసంచా కాల్చడం, అనుమతికి మించిన ధ్వనితో డీజేలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని, సైలెన్సర్ తొలగించి రణగొణ ధ్వనులు సృష్టిస్తూ వాహనాలు నడిపితే వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఆహ్లాదకరంగా వేడుకలు జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన డాక్టర్ రామకృష్ణ..

బాపట్ల జిల్లా ఇంచార్జ్ రేపల్లె నియోజకవర్గం.. .. 31 12 25.. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య న్యూ ఇయర్ క్యాలెండర్ ను బుధవారం చెరుకుపల్లి మండలం గుల్లపల్లి లోని శ్రీ సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎల్ ఎస్ రామకృష్ణకు, డా కమ్మెల హరీష్ కు సమాఖ్య బాపట్ల జిల్లా అధ్యక్షులు కూరేటి శ్రీనివాసరావు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ఏపీడబ్ల్యూజేఎస్ మరింతగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాఖ్య కార్యదర్శి వేణుగోపాలరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# చైనాకు షాకిచ్చిన భారత్..

అక్కడి నుంచి మన దేశానికి దిగుమతయ్యే వస్తువులు తగ్గనున్నాయి. చైనా, వియత్నాం, నేపాల్ దేశాలకు ఈ సుంకాలు వర్తించనుండగా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు కేంద్రం మినహాయింపు ప్రకటించింది.కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. స్టీలు ఉత్పత్తులపై దిగుమతి సుంకం మూడేళ్ల పాటు అమలులో ఉంటుంది. తొలి ఏడాది 12 శాతం పన్ను, రెండో ఏడాది 11.5 శాతం, మూడో ఏడాది 11 శాతం పన్ను వసూలు చేయనున్నట్లు పేర్కొంది.డీజీటీఆర్ సిఫార్సుతోనే నిర్ణయం..స్టీల్ దిగుమతులు గణనీయంగా పెరగడంతో దేశీయ పరిశ్రమలకు తీవ్ర నష్టం కలుగుతోందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమిడీస్ (డీజీటీఆర్) తెలిపింది. దీంతో దిగుమతి సుంకం విధించాలంటూ కేంద్రానికి సిఫార్సు చేయగా.. ఆర్థిక

# పేదల సంక్షేమమే ప్రభుత్వం యొక్క ప్రధమ లక్ష్యం..

**టిడిపి సీనియర్ నాయకులు శివప్రసాద్.**

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్న శివప్రసాద్.**



రేపల్లె . 31.. 12 25.నగరం మండలం సిరిపూడి పంచాయతీ పరిశావారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో నగరం మండల అధ్యక్షులు చింతల సుబ్బారావు, జడ్పీటీసీ మాన్యం నాగమణి, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గుర్రం మురహరి, ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు, లుక్కా గుడారంకయ్య, సమ్మెట శ్రీహరి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# నూతనంగా నిర్మిస్తున్న..కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన..

రేపల్లె . 31 12 25..రేపల్లె పెద్ద మసీదు దగ్గర బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మంజూరు చేసిన 20 లక్షల రూపాయలు నిధులతో నూతనంగా నిర్మిస్తున్నశ్రీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం లో మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పాల్గొన్నారు.... ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని శివప్రసాద్ అన్నారు.. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు.. టౌన్ ప్లానింగ్ అధికారి గోవర్ధన్ మాజీ కౌన్సిలర్ షేక్ జమీర్. టిడిపి బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గుర్రం మురహరరావు.. పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ సలీం.. జామియా మసీదు కార్యదర్శి షేక్ మొహిద్దిన్... 26వ వార్డు టిడిపి అధ్యక్షులు పఠాన్ గౌస్ మొహిద్దిన్.. మసీదు పెద్దలు వార్డ్ టిడిపి నాయకులు పాల్గొన్నారు..



# సర్పంచ్ లకు ఘనంగా ఆత్మీయ సన్మానం



అక్షరవిజేత,రాయికోడ్:
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి గెలుపొందిన సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులకు వైద్యఆరోగ్య,సైన్సు అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు ఆధ్వర్యంలో బుధవారం నల్లంపల్లి చౌరస్తా లోని ఎస్ఎస్ పాటిల్ ఫంక్షన్ హాల్ నందు సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించడం జరిగింది,
ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొంది జిల్లా,రాష్ట్ర నాయకుల వరకు రాయికోడ్ మండలం పేరు మారుమ్రోగేల అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు, అలాగే గెలుపొందిన వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులకు అభినందిస్తూ గడప గడపకు కాంగ్రెస్ పార్టీ చేరువయ్యేలా కృషి చేయాలని తెలిపారు

# వెంకటయ్యపల్లి గ్రామ అభివృద్ధే లక్ష్యం

## -నూతనంగా విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు





గ్రామ సర్పంచ్ సక్కరి రామాంజనేయులు
అక్షర విజేత దేవరకద్ర : - గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ చక్కరి రామాంజనేయులు తెలిపారు. దేవరకద్ర మండల పరిధిలోని వెంకటయ్య పల్లి గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తుల సమన్వయంతో గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని సర్పంచ్ సక్కరి రామాంజనేయులు అన్నారు. ప్రజాప్రతినిధుల సహకారం, అధికారుల ఆశీర్వాదంతో గ్రామంలోని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలోని వీధిదీపాలు, పునరుద్ధరణ లైట్స్ ఏర్పాటు చేయడంతో గ్రామంలోని మౌలిక వసతులు కల్పననే లక్ష్యంగా పని చేస్తానన్నారు. గ్రామప్రజల భద్రత, సౌకర్యం లక్ష్యంగా ప్రతి వార్డుల్లో ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో విద్యుత్ సంబంధించిన పనులను కొనసాగించడంతో ఈ కార్యక్రమంలో
ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, సంబంధిత వార్డులకు చెందిన ప్రజలు, గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు కొడకండ్ల విద్యార్థిని ఎంపిక




అక్షర విజేత గజ్వేల్ :
మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటలో ఇటీవల జరిగిన 69వ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ యుఅండర్ -14 పోటీల్లో గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఉమ్మడి మెదక్ జిల్లా తరపున పాల్గొన్న వై. అక్షయ, ఏ. సాత్విక్, ఎం. హర్షవర్ధన్‌లలో.. వై. అక్షయ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. శ్రీశైలం, పీడీ విశాల తెలిపారు.
?జనవరి 5 నుండి 10 వరకు రాజస్థాన్‌లో జరగనున్న జాతీయ పోటీల్లో అక్షయ పాల్గొననుంది. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

# కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేసి తీరుతాం

**మున్సిపాలిటీల్లోనూ ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు-ఆశావహుల జాబితాను రడీ చేయండి.**

**టిక్కెట్లు ఇప్పిస్తామని ఎవరు చెప్పినా నమ్మొద్దు-సర్వే ఆధారంగా గెలుపు గుర్రాలకే టిక్కెట్లు:-టిక్కెట్లు రానివారికి పార్టీ, నామినేటెడ్ పదవుల్లో సర్దుబాటు చేస్తాం-ఆవేశంతో రాంగ్ స్టెప్ వేస్తే రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది.**

**ఎన్నికల సమయంలో గొడవలు పెట్టుకునే నేతలను ఉపేక్షించబోం-వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేస్తాం.-మున్సిపాలిటీల్లో జరుగుతున్న అభివృద్ది అంతా కేంద్ర నిధులతోనే..**

**రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కార్పొరేషన్, మున్సిపాలిటీలకు ఇచ్చింది గాడిద గుడ్డే,-కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం లేని బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్లే,**

**కరీంనగర్ కార్పొరేషన్ సహా మున్సిపాలిటీలకు బీజేపీకి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా**

**ఇదే విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి.-మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి బండ**

అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి:

సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్:

రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల్లో కాషాయ జెండా ఎగరేయడమే బీజేపీ ముందున్న లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుని తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. టిక్కెట్ల విషయంలో పైరవీలు, మొహ మాటాలకు తావులేదని, సర్వే రిపోర్టుల ఆధారంగా గెలుపు గుర్రాలకే పార్టీ నాయకత్వం బీజేపీ టిక్కెట్లు కేటాయిస్తుందని స్పష్టం చేశారు. టిక్కెట్ల కోసం తనతోపాటు తన కుటుంబ సభ్యులకు ఫోన్లు కూడా చేయొద్దని, ఎవరైనా ఒత్తిడి తెస్తే వాళ్లకు వచ్చే టిక్కెట్లు కూడా రావని హెచ్చరించారు. టిక్కెట్ ఆశించడంలో తప్పు లేదని, గెలవలేని పరిస్థితి ఉన్నప్పుడు అర్ధం చేసుకుని పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. టిక్కెట్లు రాకపోయినా పార్టీ పరంగా, నామినేటెడ్ పోస్టుల పరంగా వారికి న్యాయం చేస్తామన్నారు. ఈసారి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎక్కువ మంది నామినేటెడ్ పోస్టులు దక్కేలా క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సందర్భంగా టిక్కెట్ల కోసం, ఇతరత్రా విషయాల్లో గొడవలకు దిగే నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని, వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులను కోరారు. టిక్కెట్లు రాలేదనే కోపంతో పార్టీని వదిలివెళ్లాలనుకునే వారి రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు. ఈసారి తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, రాజకీయ భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకోవద్దని సూచించారు. తనకు పార్టీ గెలుపు, పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. బ్లాక్ మెయిల్ కు బెదిరింపులకు బండి సంజయ్ లొంగే రకం కాదని స్పష్టం చేశారు.

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ లోని త్రిధా హోటల్ లో కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల్లోని పట్టణ, జోన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిషా?రెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలిలా ఉన్నాయి:

ఎన్నికల్లో టిక్కెట్లు ఇప్పిస్తానని ఎవరైనా హామీ ఇచ్చినా నమ్మొద్దు. సర్వే ఆధారంగా గెలిచే అవకాశమున్న వాళ్లకు మాత్రమే టిక్కెట్లు వస్తాయి. పార్టీ నాయకత్వం మాత్రమే టిక్కెట్లు ఇస్తుంది. ఈ విషయంలో ఎవరి మాటలు నమ్మి మోసపోవద్దు. కరీంనగర్ తోపాటు అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీకి మంచి వాతావరణం ఉంది. ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు. ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేసి తీరుతాం. ఇతర మున్సిపాలిటీల పీఠాలను సైతం బీజేపీ గెలుచుకునేలా చేస్తాం. ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు. బీజేపీ నాయకులు, ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే నాయకులు మాత్రం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి. టిక్కెట్లు రానివారికి పార్టీ, నామినేటెడ్ పదవుల్లో సర్దుబాటు చేస్తాం. ఆవేశంతో రాంగ్ స్టెప్ వేస్తే రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. ఎన్నికల సమయంలో గొడవలు పెట్టుకునే నేతలను ఉపేక్షించబోం. వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేస్తాం.

మున్సిపాలిటీలు, కార్పొరేషన్ అభివృద్ధి విషయంలో పదేళ్లలో బీఆర్ఎస్, రెండేళ్లలో కాంగ్రెస్ చేసిందేమీ లేదు. కేంద్ర నిధులతోనే ఆయా మున్సిపాలిటీల్లో అభివృద్ది జరుగుతోంది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కార్పొరేషన్, మున్సిపాలిటీలకు ఇచ్చింది గాడిద గుడ్డు మాత్రమే. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం లేని బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్లే. ఈ నేపథ్యంలో



కరీంనగర్ కార్పొరేషన్ సహా మున్సిపాలిటీలన్నింటినీ బీజేపీకి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిద్దాం. ఇదే విషయాన్ని మీరు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి. ఇంటింటికీ వెళ్లి బీజేపీకి ఓటేసేలా ప్రచారం చేయండి. మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున బోగస్ ఓట్లు ఉన్నాయని వార్తలు వస్తున్నాయని, వెంటనే ఓటర్ల ముసాయిదా జాబితాను డివిజన్లు, వార్డుల వారీగా సేకరించి ఇంటింటికీ వెళ్లి పరిశీలించండి. బోగస్ ఓట్లు ఉంటే వెంటనే ఫిర్యాదు చేయండి.

# వినూత్నంగా నూతన సంవత్సర వేడుకలు.

## -ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మోడల్ స్కూల్ విద్యార్థుల మధ్యే వేడుకలు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

సామాన్యంగా నూతన సంవత్సర వేడుకలంటే విందులు, పార్టీలు, మద్యంతో జరుపుకోవడమే ఆనవాయితీగా మారింది. కానీ ఇబ్రహీంపట్నం ప్రాంతానికి చెందిన ప్రముఖ సంఘసేవకుడు, టీఎస్ఆర్టీసీ కండక్టర్ బజారు భిక్షపతి మాత్రం ఈసారి వినూత్నంగా జరుపుకున్నాడు. ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మోడల్ స్కూల్ విద్యార్థుల మధ్యే కేక్ కట్ చేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపాడు. ఈ కార్యక్రమం ద్వారా నేటి యువతకు ఒక మంచి సందేశం ఇచ్చాడు భిక్షపతి. "నూతన సంవత్సర వేడుకలు విద్యార్థులతో, అనాథలతో లేదా వ ృద్ధులతో జరుపుకోవడం ఎంతో ఆనందదాయకం. అలా చేస్తే సమాజానికి మంచి జరుగుతుంది" అని ఆయన సూచించారు. బస్సులోనే విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఈ సందేశాన్ని అందరికీ చేరవేశారు. సంఘసేవతోపాటు ఆర్టీసీ కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న భిక్షపతి, ఇలాంటి కార్యక్రమాలతో ప్రయాణికులను ఆకర్షిస్తూ టీఎస్ఆర్టీసీ సంస్థకు మంచి పేరు తెచ్చిపెడుతున్నాడు. గతంలోనూ అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించిన ఆయన, ఈసారి బస్సు ప్రయాణికుల మధ్యలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం ద్వారా అందర్నీ ఆలోచింపజేస్తున్నాడు. ఈ వినూత్న కార్యక్రమం



సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో పలువురు భిక్షపతిని అభినందిస్తున్నారు. సమాజంలో మంచి విలువలను పంచే ఇలాంటి చొరవలు మరిన్ని రావాలని అందరూ కోరుకుంటున్నారు.

# పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ పంపిణీ

**పిఆర్ టియు మండల అధ్యక్షులు**

**రేబల్లి శ్రీనివాసరావు**



అక్షర విజేత గజ్వేల్:

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పీఆర్ టియు మార్కూక్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కూక్ లో పిఆర్ టియు మండల అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్ ల ఆధ్వర్యంలో నూతన 2026 క్యాలెండర్ ను ఆవిష్కరిస్తూ మండలంలోని ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.మర్కూక్ పిఆర్ టి యు మండల అధ్యక్షులు రేపల్లి శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్ మాట్లాడుతూ

2026 నూతన సంవత్సరంలో ఉపాధ్యాయ సమస్యలు సిపిఎస్ రద్దు జరిగి ఓపిఎస్ దిశగా 2026 సంవత్సరం ఫలితాలు ఇవ్వాలని ప్రధానంగా ఇన్సర్విస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇస్తూ పార్లమెంట్లో చట్టం తేవాలని పెండింగ్లో ఉన్న బిల్లులన్నీ క్లియరెన్స్ వచ్చే విధంగా పిఆర్సి మరియు పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ ల సాధన సంవత్సరంగా 2026 సంవత్సరం చరిత్రలో నిలిచిపోవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు మండల విద్యాధికారి వెంకట్ రాములు కలిసి క్యాలెండర్ అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పిఆర్ టి యు సంఘం ఆధ్వర్యంలో పాఠశాల లో నూతన సంవత్సర క్యాలెండర్ను పంపిణీ చేస్తూ ఉపాధ్యాయులందరికీ శు భాకాంక్షలు తెలియజేస్తూ సమస్యల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పి ఆర్ టి యు అసోసియేట్ అధ్యక్షులు రామక ృషా?రెడ్డి, నరసింహులు ,షాబుద్దీన్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదిరెడ్డి గణేష్ మండల సీనియర్ నాయకులు లయన్ రమణారావు జగన్నాథం, రమణారావు జగన్నాధము, వైవియన్ రెడ్డి, బ్రహ్మయ్య వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.పాఠశాలల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు నూతన క్యాలెండర్ను అందజేసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# చింతల సాంగ్వీ వద్ద ప్రమాదకర మలుపులో పిచ్చి మొక్కల తొలగింపు.

అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం నుంచి మోర్కండి వెళ్లే ప్రధాన రహదారిలో, చింతల సాంగ్వీ గ్రామ సమీపంలోని సెల్ టవర్ వద్ద ఉన్న ప్రమాదకర ముల మలుపులో ఎత్తుగా పెరిగిన పిచ్చి మొక్కలు, రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో రాకపోకలు భయానకంగా మారాయి. ఈ పరిస్థితిని గమనించిన ఆదివాసీ యువజన యూత్ చింతల సాంగ్వీ గ్రామ యువకులు స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి శ్రమదానం చేపట్టారు. యూత్ అధ్యక్షుడు సిడం



సుభాష్ నేత ృత్వంలో యువకులు పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించి, రహదారికి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. దీంతో రోడ్డుపై ద ృశ్యమానత పెరిగి, వాహనదారులకు ప్రమాద భయం తగ్గింది. ఈ శ్రమదాన కార్యక్రమంతో స్థానిక ప్రజలు, రైతులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.



రోడ్డు భద్రతకు ఆదివాసీ యువజన యూత్ చేసిన ఈ సేవా కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని పలువురు కొనియాడారు. ప్రజా సమస్యలను స్వయంగా గుర్తించి పరిష్కరించిన యువకులను గ్రామస్తులు అభినందించారు



# హరే రామ నామ సప్తాహం ముగింపు ఉత్సవాలు

## -అదుతేం నామ సప్తాహ సమాపనోత్సవం

## -శాస్త్రోక్తం విశ్వనాథ శాస్త్రి శతజయంతి సభ

అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం బావనందాపూర్ లోని పాండురంగా శ్రమ%శీ%లో బుధవారం రెండు అదుతేమైన కార్యక్రమాలు సంపన్నంగా జరిగాయి. ఓవైపు హరే రామ నామ సప్తాహం ముగింపు ఉత్సవాలు వైభవోపేతంగా జరగగా మరోవైపు మెదక్ జిల్లా శివంపేటకు చెందిన విఖ్యాత శాస్త్ర సంస్కృత పండితులు శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి శతజయంతి సభ శాస్త్ర చర్చ సభక్తి కంగా జరిగాయి. ఉదయం సర్వ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగా హరే రామ సప్తాహ ముగింపు కార్యక్రమం జరిగింది. 82 ఏళ్ల వయసులోనూ అదుతేంగా సప్తహాలు నిర్వహిస్తున్న సర్వ లక్ష్మమ్మను ఈ సందర్భంగా కొనియాడారు. శతకోటి హరే రామ జపం పూర్తయిన నేపథ్యంలో సరదా త్రిశతకోటి ( 356 కోట్ల) హరే రామ మహా మంత్రాన్ని చేయాలని పాండురంగ ఆశ్రమం ఈ సందర్భంగా సంకల్పించింది. ప్రతి సంవత్సరం ఆశ్రమ వార్షికోత్సవం సందర్భంగా అవధూతేంద్ర స్వామి శిష్య బ ృందంతో సప్తాహం నిర్వహిస్తానని వాసుదేవ వాసుదేవ ద్వానాల మధ్య ప్రకటించారు.

మరోవైపు విఖ్యాత శాస్త్రవేద పండితులు విశ్వనాథ శాస్త్రి శత దేనికి కార్యక్రమం శాస్త్రోప్తంగా వేద పండితుల ఆధ్వర్యంలో జరిగింది. పురాణం మహేశ్వర శర్మ శాస్త్ర చర్చ చేయగా శాస్త్రుల వెంకటేశ్వర శర్మ దేవ దత్త శర్మ దర్భనం శర్మ గౌరీభట్ల సత్యనారాయణ శర్మ తదితర పండితులు శాస్త్రి తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పెద్ద సంఖ్యలో ఆశ్రమ భక్తులు శాస్త్రి శిష్యులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# చిన్న పది పైసల నాణాలతో 2026 అదుతే చిత్రం

**చిత్రించి ఆవిష్కరించిన రామకోటి రామరాజు-1988 నాటి అరుదైన అలనాటి నాణాలు**

అక్షర విజేత గజ్వేల్:

నేడు కంటికి కనిపించని నాణాలు, అలనాడు వాడిన అరుదైన చిన్న పది పైసల నాణాలు1988 నాటి నాణాలను ఉపయోగించి ఆంగ్ల నూతన సంవత్సరం అయినటువంటి 2026 సంఖ్యను స్వాగతం పలుకుతు అదుతేంగా చిత్రించి బుధవారం ఆవిష్కరించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు తమ వ ృత్తిలో ఉన్నత శిఖరాలకు ఎదిగి అనుకున్న లక్ష్యం చేరుకోవాలన్నారు.




భగవన్నామాన్ని స్మరించడం మరిచిపోవద్దన్నారు. శాశ్వతమైన రామ నామాన్ని ప్రతి ఒక్కరు లిఖించి తరించాలన్నారు. ఇలాంటి అదుతే కళాకండాలని చిత్రించిన రామకోటి రామరాజును పలువురు అభినందనలు తెలిపారు.

# రోగుల ఆరోగ్యానికి.... 'నారాయణరావు'

# న్యూట్రిషన్

## - ఉచితంగా న్యూట్రిషన్ అందిస్తున్న కొప్పెర్ల యువనేత నారాయణరావు

## - వైద్యాధికారుల సమక్షంలో న్యూట్రిషన్ ప్యాకెట్ల అందజేత





పూసపాటిరేగ:మండలంలోని కొప్పెర్ల పంచాయతీ యువనేత భావిశెట్టి నారాయణరావు టీబీ వ్యాధగ్రస్తులకు అండగా నిలిచి వారి ఆరోగ్యానికి భరోసా కల్పించారు. టిబి రోగుల ఆరోగ్యానికి సహాయసహకారాలు అందించేందుకు ముందడుగు వేశారు. ఈ మేరకు మండలంలోని కొప్పెర్ల పంచాయతీలో పూసపాటిరేగ వీ హెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ ప్రమీల దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వస్ట్ నారీ ససక్తి పరివార్ అభియాన్" కార్యక్రమంలో టిబి రోగులకు పౌష్టికాహారం ( న్యూట్రిషన్ )ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ "ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం" అనే నినాదంతో మాతా శిశు సంరక్షణ, క్యాన్సర్ వ్యాధుల నివారణ, అసంక్రమిత వ్యాధుల నివారణ, మహిళల కు వచ్చే ఆరోగ్య సమస్యల నివారణ, కిషోర బాలికలలో రక్తహీనత నివారణ గురించి ఉద్దేశించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో నేను భాగస్వామిని కావడం సంతోషంగా ఉందని అన్నారు.

# హెచ్ బి ఎల్ పరిశ్రమలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు

## - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ,కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సదస్సు




- విజయనగరం:ప్రస్తుతకాలంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యతగా మారిందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఏ కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం భబిత ఉత్తర్వులు మేరకు పర్యావరణపై అవగాహనను పెంపొందించాలని ఉద్దేశంతో కాలుష్య నియంత్రణ మండలి శాఖ సహకారంతో కందివలస గ్రామం, పూసపాటిరేగ మండలంలో బుధవారం హైదరాబాద్ బ్యాటరీస్ హెచ్ బి ఎల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో పర్యావరణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఏ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వృక్ష సంరక్షణ,ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, నీటి వనరుల పరిరక్షణ, స్వచ్ఛత వంటి అంశాలు భవిష్యత్ తరాలకు ఎంతో కీలకమని అన్నారు. పర్యావరణ సమతుల్యత కాపాడితేనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని వివరించారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ వారు ఇచ్చిన నినాదం " ప్రొటెక్ట్ టుడే" " సెక్యూర్ టుమారో" ఈ నినాదంతో అవగాహన కార్యక్రమాల్ని చేస్తున్నట్లుగా తెలిపారు.భారత రాజ్యాంగం లో ఆర్టికల్ 21 ప్రకారము ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించే హక్కు ఉందని, ప్రజలందరికీ స్వచ్ఛమైన గాలి ,స్వచ్ఛమైన నీరు పొందే హక్కు ఉందని, ఇది



రాజ్యాంగబద్ధమైన హక్కు అని తెలియజేశారు . అదేవిధంగా బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, సింగిల్ యూస్ ప్లాస్టిక్ గూర్చి తెలియజేశారు. ప్లాస్టిక్



వాడకాన్ని భారత ప్రభుత్వం 2022లో నిషేధించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పర్యావరణం కలుషితం కాకుండా రీసైకిల్ యూనిట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ అవగాహనపై పోస్టర్ను రిలీజ్ చేశారు. అదేవిధంగా ఫ్యాక్టరీ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. హాజరైన ఫ్యాక్టరీ ఉద్యోగులతో పర్యావరణాన్ని కాపాడేందుకు వ్యక్తిగతంగా కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి సరిత, ఫ్యాక్టరీ సీనియర్ జనరల్ మేనేజర్ వి సునీల్ కుమార్ మరియు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ఉద్యోగికి ఘనంగా వీడ్కోలు నేటి

- విజయనగరం: జిల్లా పౌరసరఫరాల శాఖ లో ఆఫీస్ సబార్డినెట్ గా పని చేస్తూ బుధవారం పదవీ విరమణ చేసిన షేక్ ఇబ్రహీం కు జిల్లా రెవిన్యూ అసోసియేషన్ ఘనంగా సన్మానించారు. కలెక్టరేట్ ఏ.ఓ దేవ్ ప్రసాద్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మురళి , రెవిన్యూ అసోసియేషన్ తరపునఅధ్యక్షులు తాడ్డి గోవిందు, జిల్లా సెక్రెటరీ సూర్య , ఇతర రెవిన్యూ సిబ్బంది ఆయన సేవలను కొనియాడారు. ఇబ్రహీం జిల్లాలో పనిచేసిన పలువురు కలెక్టర్ల వద్ద దఫేదార్ గా పని చేసి అందరి మన్ననలు పొందారని అధికారులు కొనియాడారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వం యొక్క ప్రధమ లక్ష్యం..

**టిడిపి సీనియర్ నాయకులు శివప్రసాద్.**

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్న శివప్రసాద్.**

రేపల్లె 31.. 12 25.నగరం మండలం సిరిపూడి పంచాయతీ పరిశావారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో నగరం మండల అధ్యక్షులు చింతల సుబ్బారావు, జడ్పీటీసీ మాన్యం నాగమణి, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గుర్రం మురహరి, ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు, లుక్కా గుడారంకయ్య, సమ్మెట శ్రీహరి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యుత్ ఉప కేంద్రం తనిఖీ సిఎండీ

## - పూసపాటిరేగ మండల విద్యుత్ శాఖ ఏఈ దేముడు సేవలపై సంతృప్తి



పూసపాటిరేగ:మండలంలోని పాత కొప్పెర్ల గ్రామం సమీపంలోని విద్యుత్ ఉప కేంద్రంను సి ఎం డి పృథ్వీరాజ్ తనిఖీ చేసారు. సబ్-స్టేషన్లలోని పరికరాల పనితీరు, నిర్వహణ, విద్యుత్ సరఫరా, భద్రతకు సంబంధించి ఈ ఈ సురేష్ బాబు , డీ ఈ మాధవనాయుడుతో కలిసి పరిశీలించారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా, మౌలిక సదుపాయాల మెరుగుదల, కొత్త ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, ప్రమాద నివారణ. పీ పి పి విధానం , విద్యుత్ రంగంలో ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన సంస్కరణల అమలు తీరుపై ఆరా తీసారు.ఉప కేంద్రం నిర్వహణ తీరుపై ఆరా తీసారు.మండల విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ దేముడు సేవలపై సంతృప్తి వ్యక్తం చేసారు.స్థిరంగా, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతుందో లేదో పరిశీలించాలని సూచించారు. ప్రమాదాలను నివారించే చర్యలు, విద్యుత్ లైన్ల పరిస్థితిని అంచనా వేయడం.రికార్డులు నిర్వహణ, ఉత్పత్తి, సరఫరాకు సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేసారు





# నూతన పింఛన్ అందజేత

## - కూటమి ప్రభుత్వం నిర్ణయంతో పింఛన్ దారుల కళ్లలో ఆనందం

- పూసపాటిరేగ:మండలంలోని పేరాపురం గ్రామానికి చెందిన కోన రాములు అనే వ్యక్తి డిసెంబర్ నెలలో మృతి చెందాడు.దీంతో మృతుని భార్య అయినటువంటి కోన రామయ్యమ్మకి ఎటువంటి ఆసరా లేకపోవడంతో ఇల్లుగడవడం కూడా కష్టతరం కావడంతో పింఛను పెట్టాలని కూటమి నాయకులకు ఆశ్రయించింది.దీనితో కూటమి నేతలు సర్పంచ్ రౌతు శ్రీరామమూర్తి , కొలిచిన రమేష్, బూర సతీష్, కొలిచిన శరత్ , బొంతు రవికుమార్ పింఛను మంజూరుకు సిఫార్సు చేయడంతో నెలరోజులు తిరగకముందే బాధితురాలు రామాయమ్మకు పింఛన్ అందజేయడంతో ఆమె కళ్లలో ఆనందం వెల్లివిరిసింది.ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం రామయమ్మకు పింఛన్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్షపాతి కూటమి ప్రభుత్వం అని తెలిపారు.

# మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబానికి టిడిపి భీమా



- పూసపాటిరేగ: ప్రమాదంలో మరణించిన తెదేపా కార్యకర్త మైలపల్లి హరి కుటుంబానికి రూ.5లక్షల బీమా వర్తిస్తుందని ఆ పార్టీ నేత మైలపల్లి సింహాచలం వెల్లడించారు.నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగ మండలం చింతపల్లి పంచాయతికి చెందిన మైలపల్లి హరి ఈనెల 17న రోలచప్పిడి వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుడికి భార్య చిన లక్ష్మీ ,ముగ్గురు కుమార్తెలు ,ఒక కుమారుడు ఉన్నారు.ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి టిడిపి సభ్యత్వం ఉండటంతో బీమా వర్తించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా సింహాచలం మాట్లాడుతూ.. కార్యకర్తలకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అండగా నిలుస్తున్నారని అన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా తెదేపా కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేశామన్నారు. ప్రాణాలు పణంగా పెట్టి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ, నేతలు, నాయకులు అండగా ఉంటారన్నారు.

# లింగనిర్ధారణ పరీక్షలు నిషేధం

## - రెల్లివలస పీ హెచ్ సి వైద్యాధికారిణి భాగ్యరేఖ






పూసపాటిరేగ:తేదీ లింగనిర్ధారణ పరీక్షలు నిషేధం అని రెల్లివలస పీ హెచ్ సి వైద్యాధికారిణి భాగ్యరేఖ చెప్పారు.మండలంలోని కుమిలి గ్రామంలో రెల్లివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భాగ్యరేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో లింగనిర్ధారణ పరీక్షల చేయడం నేరం అని వివరించారు.లింగనిర్ధారణ పరీక్షల నిషేధం , స్త్రీ పురుష నిష్పత్తిలో తేడాల వలన సమాజంపై పడే దుష్పరిణామాలను గూర్చి అవగాహనా సదస్సు నిర్వహించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చెయ్యడం చట్టరీత్యా నేరం ఇటువంటి నేరానికి పాల్పడిన వారికి జరిమానాతో పాటు జైలుశిక్ష కూడా విధించబడుతుందని అన్నారు. సమాజంలో అందరికీ అవగాహన కల్పించి స్త్రీ పురుష నిష్పత్తి తగ్గకుండా కృషి చెయ్యాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ ఈ వో శివ , ఆరోగ్య కార్యకర్తలు,అంగనవాడీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# రెవెన్యూ గ్రామ సభలలో కొత్త పట్టాదారు పాసు పుస్తకముల పంపిణీ

## - జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి



- విజయనగరం:జిల్లాలో రీసర్వే పూర్తి అయిన గ్రామాలలో రెవెన్యూ గ్రామ సభల ద్వారా రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకములు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి తెలిపారు.జిల్లాలోని అన్ని మండలములలో, అధికారులు ముందుగా నిర్దేశించిన గ్రామాలలో మరియు తేదీలలో, 02.01.2026 నుండి 09.01.2026 వరకు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సంబంధిత అధికారులు కొత్త పట్టాదారు పాసు పుస్తకములను పంపిణీ చేయనున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.రీసర్వే పూర్తైన గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ గ్రామ సభలకు హాజరై కొత్త పట్టాదారు పాసు పుస్తకములను పొందవలసినదిగా కలెక్టర్ కోరారు.

# ముక్కోటి ఏకాదశి పర్వదినం న బృందావనం కాలనిలో వేంకటేశ్వరస్వామికి అంగరంగ వైభవంగా వేడుకలు

కావలి, ;నభూతో నభవిష్యతికావలి బృందావనం కాలనీలో మంగళవారం రోజున వైభవోపేతంగా ముక్కోటి వేడుకలుఘనంగా నిర్వహించారు,బృందావనం కాలనీ వ్యవస్థాపకులు,మహా భక్త వరేణ్యులు బిలకోట క్షేత్ర పాలకమండలి మాజీ చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి,అలయకమిటి నేతృత్వంలో వైభవంగా శ్రీ భూనీలా సమేత వేంకటేశ్వరుని వైకుంఠ ద్వారదర్శనం కల్పించారు.ఆలయం వెలుపల నుంచి మొదలై లోపల ప్రాంగణమంతా కళ్ళు చెదిరేలా పరిమళ పుష్పాలు,పుష్ప మాలికలతో అద్భుత అలంకరణలు, పుష్ప ఫలకాలతో దేదీప్య మానంగా అంతరాలయ ప్రాంగణం కోలాహలంగా జరిగాయి.తిరుమల తరహాలో దర్శన ఏర్పాట్లు,అర్చకుల ఆశీర్వచనం,ప్రసాద వితరణతిరుమల వైభవాన్ని తలపించే రీతిలో ఆధ్యాత్మిక తృష్ణను కళ్ళముందు నిలిపిన శ్రీరాం మాల్యాద్రినిఅలయకమిటి నిర్వహులను సర్వత్రా కొనియాడుతున్న భక్త కోటి ప్రజానీకం.తిరుమల కి వెళ్లలేని వారు కావలి లో దైవ దర్శనం కల్పించి అన్నిఏర్పాట్లు పూర్తి చేసి భక్తులకు స్వామి దర్శిన భాగ్యం కల్పించారు.ఈ సందర్భశీగా భక్తులు ,మన్ననలు పొందితున్న శ్రీరామ్ మాల్యాద్రి,మరియు అలయకమిటి సభ్యులు.



## ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల అమలను ఆరా తీసిన కలెక్టర్ కీర్తి చేకూరి.

కడియం కడియం మండలం వేమగిరి గ్రామంలో నిర్వహించిన ఎన్‌టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రతినెల ఇంటి వద్దనే పెన్షన్ సొమ్ము అందచేయడం జరుగుతోందా, నిత్యావసర సరుకుల పంపిణీ సక్రమంగా జరుగుతోందా అనే విషయాలను కలెక్టర్ తెలుసుకున్నారు.పెన్షన్ పంపిణీ సమయంలో ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారా అని లబ్ధిదారులను ప్రశ్నించారు. పెన్షన్ సొమ్మును ఏ అవసరాల కోసం వినియోగిస్తున్నారని అడగగా, ఎక్కువగా మందుల కొనుగోలుకు ఖర్చు చేస్తున్నామని లబ్ధిదారులు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. అయితే ఆయుర్వేద మందులు వినియోగిస్తున్నట్లు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తెలిపారు.అలాగే పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న బియ్యం వినియోగంపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. రేషన్ బియ్యం దళారులకు ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని అడగగా, ఇంట్లోనే వినియోగిస్తున్నట్లు లబ్ధిదారులు స్పష్టం చేశారు.ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ జరుగుతున్న తీరును వేమగిరి గ్రామంలో పరిశీలించిన కలెక్టర్ కీర్తి చేకూరి, ఎన్‌టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారులు జి. సింహాచలంకు వృద్యప పెన్షన్, పి. కొండాలమ్మకు వితంతు పెన్షన్ సొమ్మును స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్‌టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, సమయపాలనతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2,34,076 మంది పెన్షన్ లబ్ధిదారులకు గాను రూ.102.82 కోట్ల పెన్షన్ సొమ్ము పంపిణీ చేయాల్సి ఉండగా, మధ్యాహ్నం వరకు 2,06,405 మంది (88 శాతం) లబ్ధిదారులకు రూ.89.88 కోట్లు ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు. మిగిలిన పెన్షన్లను కూడా అదే రోజు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించామన్నారు.ఈ కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ ఎన్.వి.వి.ఎస్. మూర్తి, ఇంచార్జి తహసిల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సై సుమన్‌కు ఉత్తమ సేవా అవార్డ్

కావలి, నెల్లూరుజిల్లా ఎస్పీ అజితా వెజండ్ల చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కార అవార్డు అందుకున్న కావలి వన్ టౌన్ ఎస్సై సుమన్.నెల్లూరు జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం వార్షిక జిల్లా క్రైమ్ మీటింగ్ జరిగింది.ఏడాదిగా ఉత్తమంగా సేవలు అందించిన వారికి జిల్లా ఎస్పీ ప్రశంసలు చేశారు. ఇందులో భాగంగా కావలి వన్ టౌన్ ఎస్సై సుమన్ కు ఉత్తమ సేవా పురస్కార అవార్డ్ ఇవ్వడం జరిగింది.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో గంగాధర్..

వెలిగండ్ల, : మండల పరిధిలోని మొగల్లూరు గ్రామపంచాయతీలో బుధవారం ఒక్కరోజు ముందే పెన్షన్లు పంపిణీ చేయాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి ఆర్ గంగాధర్ ఆధ్వర్యంలో మొగల్లూరు బస్టాండ్ సెంటర్ నందు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బైసాని సుబ్రహ్మణ్యం మాజీ పార్టీ అధ్యక్షుడు పల్నాటి బాలకోటిరెడ్డి, బూత్ కన్వీనర్ సోమిశెట్టి వెంకట సుబ్బారావు, ఎస్.కె మౌలానా ఆజాద్, మహిళా నాయకురాలు షేక్ షానావాజ్ బేగం, సిద్దు హుస్సేన్ కృపయ్య, సచివాలయం సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.





## రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన కడియం ఎంపీపీ ప్రసాద్.

కడియం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టియు) క్యాలెండర్ ను కడియం మండల ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ బుధవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలలో ఆర్వో ప్లాంట్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు తాగునీరు అందించాలని కోరారు. అనుకూలంగా స్పందించిన ఎంపీపీ త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెరిగే విధంగా మరింత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు వెలుగుబశీటి నాని, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ చిలుకూరి ప్రభ, ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఎం లక్ష్మణ రావు, మండల అధ్యక్షులు సబ్బతి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ షరీఫ్, ఆర్థిక కార్యదర్శి సబ్బతి అబ్బులు, మహిళా అధ్యక్షురాలు బద్దె ఇందిర, గంగా భవాని, అలీ, సులేమాన్ జిల్లా నాయకులు బొర్రా వీర్రాజు, దాసరి శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో వై శంకరరావు





వలేటివారిపాలెం మండలం అమరావతి జ్యోతి మండలంలో బడే వారి పాలెం నూకవరం పోకూరు పోలినేని పాలెం సచివాలయాల్లో బుధవారం ఉదయాన్నే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఎంపీడీవో శంకరరావు పంపిణీ చేయడం జరిగింది వెరిఫికేషన్ చేయడం జరిగింది ఈ సందర్భంగా పెన్షనర్ లబ్ధిదారులకు ఐవిఆర్ఎస్ కాల్స్ పై అవగాహన కల్పించడం అయినది ఈ డిప్యూటీ ఎంపీడీవో నారాయణ మరియు శాఖవరం సచివాలయం నందు పెన్షన్ పంపిణీ కార్యక్రమం డిప్యూటీ ఎంపీడీవో నారాయణ పంచాయతీ పరివేక్షించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రాంబాబు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద బాధితులకు భరోసాగా బాధ్యత సేవా సంస్థ.

కడియం కడియం మండలం, కడియపులంక గ్రామపంచాయతీ దోసాలమ్మ కాలనీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన యాల్లంశెట్టి సముద్రుడు, లక్ష్మీల కుటుంబాలకు బాధ్యత సేవా సంస్థ బియ్యం, వంట సామాగ్రి, దుస్తులు, నగదు, అందజేశారు. మండల మాజీ వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షులు ఈలీ గోపాలం బాధితులకు 25 కేజీల బియ్యం, దుస్తులు అందజేయగా, వైయస్ఆర్సీపీ నాయకులు ఆరేటి వెంకట్రావు 2000 రూపాయలు సహాయంగా అందించారు. ఈ సందర్భంగా బాధ్యతా సేవా సంస్థ అధ్యక్షులు గిరజాల బాబు మాట్లాడుతూ బాధితులు తమ జీవితకాలం కష్టపడి సంపాదించి, ఇల్లు నిర్మించుకుందామని ఉంచుకున్న నాలుగు లక్షల యాభై వేల రూపాయలు ఈ అగ్ని ప్రమాదంలో కాలి బూడిదవటం దురదృష్టకరమని, బాధితులు ధైర్యంగా ఉండాలని అన్నారు. మంచి మనసుతో సహాయం చేసిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ విభాగ కార్యదర్శి తిరుమలశెట్టి శ్రీను, మార్గాని బలరామ్, గట్టి వీరబాబు, ముద్రగడ మహేష్, పున్నమరాజు వీర్రాజు, సర్కార్ బాషా, చిలుకూరు రామకృష్ణ, బత్తిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర వేడుకలను విజయవంతం చేయండి..

### కనిగిరి నియోజకవర్గం ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల..

కనిగిరి టౌన్, : ప్రతి ఒక్కరి జీవితంలో సరికొత్త వెలుగులు నింపాలని గత ఏడాది చేదు అనుభవాలను బాధాకరమైన విషయాలను మరచి ఈ కొత్త సంవత్సరంలో భగవంతుని ఆశీస్సులుప్రతి ఒక్కరు పై ఉండాలని ఆకాంక్షిస్తూ, నియోజకవర్గం ప్రజలకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు శ్రేయోభిలాషులకు ముందస్తు గా 2026 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనల్లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నూతన సంవత్సరం 2026 వేడుకలను కనిగిరిలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని తదుపరి కేక్ కటింగ్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా సోదరులు కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు.



## బి.ఆర్. ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర సంబరాలు






కందుకూరు, :కందుకూరు పట్టణంలోని బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల వారి పామూరు రోడ్ నందు ఉన్న ఒలంపియాడ్ స్కూల్ , మరియు ఐఐటి & మెడికల్ అకాడమీ జూనియర్ కాలేజ్ లలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయమైన వస్త్రాలతో ఆకర్షణీయంగా కనిపించారు. ఆనందోత్సాహాలతో కేకులు కట్ చేసి పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్పారు. ఒకరినొకరు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ.. పాత సంవత్సరంలో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కొత్త ఆశలతో కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా..ఈ నూతన సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మనలో ఉన్న లోపాలను సవరించుకొని నూతన సంవత్సరంలో అందరూ నూతన లక్ష్యాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ..అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్ర బాబు లు వారి విలువైన సందేశాలను విద్యార్థులకు తెలియజేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ కాలేజ్,పాఠశాల ల డీన్స్,ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కందుకూరు నియోజకవర్గ ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు - దేవళ్ళ భాస్కర్ రావు

గుడ్లూరు,

పవన్ కల్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు కొనసాగేలా కందుకూరు నియోజకవర్గ ప్రజలకు జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా భాస్కర్ రావు తన సందేశాన్ని ఇస్తూ రాబోయే నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాలానికి అనుగుణంగా తమ జీవన శైలిలో ఆరోగ్యకరమైన పరిస్థితులు అలవరుచుకోవాలి. పాత సాంప్రదాయాలు ఆచార వ్యవహారాల్లో ఉత్తమం అయిన వాటిని కొనసాగించాలి. బూజు పట్టిన కుంచిత భావాలకు స్వస్తి చెప్పి ఈ నేల మీద ప్రేమ అభిమానం ఆరాధన చూపుతూ సనాతన ధర్మం ను పాటించడం మనందరి బాధ్యతగా భాస్కర్ రావు తెలిపారు.



# గుడ్లూరు మండలంలో పింఛన్లు పంపిణీ చేసిన

# ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు

## మత్స్యకార గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి -జెట్టీ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం

## పునరావాసకాలనీల్లో అన్ని వసతులు కల్పిస్తాం -తీరప్రాంత గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన







కందుకూరు, తీర ప్రాంత గ్రామాల్లో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. గుడ్లూరు మండలంలోని మొండివారిపాలెం, ఆవులవారిపాలెం గ్రామాల్లో మత్స్యకారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారం ఆయన పంపిణీ చేశారు. స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఆయన పింఛన్ నగదును అందించారు. వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగారు.అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ల మొత్తాలను ఒకేసారి పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వంలో ఏడాదికి 250 రూపాయల చొప్పున పెంచుతూ ప్రజలను మోసం చేశారని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ చంద్రబాబు నాయుడు మాత్రం పించన్ల విషయంలో వెనక్కి తగ్గడం లేదన్నారు. పేదల పట్ల, వారి ఆరోగ్యం పట్ల ఆయనకు ఎంతో ప్రేమ ఉందని, వారి కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు నిత్యం ఆలోచిస్తుంటారని ఎమ్మెల్యే చెప్పారు. రామయపట్నం పోర్టు నిర్వాసిత గ్రామాలైన ఆవులవారిపాలెం, మొండివారిపాలెంలో గత ప్రభుత్వం కనీస సౌకర్యాల గురించి పట్టించుకోలేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. తమ ప్రభుత్వంలో రోడ్లు, ఇతర వసతులు కల్పించామని చెప్పారు. నిత్యం చేపలవేటపై ఆధారపడ్డ మత్స్యకారుల కోసం జెట్టీ ఏర్పాటు అవసరం ఉందని అన్నారు. ఇటీవల టెండర్లు కూడా పూర్తికాగా, త్వరలో పనులు మొదలవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. స్మశానం కోసం మూడు ఎకరాల భూమిని కూడా కేటాయించామన్నారు. అలాగే కర్లపాలెం నిర్వాసితుల సమస్యలన్నీ పరిష్కారం చేశామని చెప్పారు. వారికి నష్టపరిహారం పెంచి ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించానని, కర్లపాలెం వాసులు కూటమి ప్రభుత్వం చేసిన మేలును గుర్తించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మత్స్యకార భరోసా పథకం కింద గతంలో 10 వేలు ఇస్తుండగా, కూటమి ప్రభుత్వంలో ఆ మొత్తాన్ని 20 వేలకు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వివరించారు. అలాగే రామాయపట్నం నుంచి తెట్టు వరకు రోడ్డు



పూర్తిగా దెబ్బతిన్నదని, కొత్త రోడ్డు నిర్మాణానికి 1.53 కోట్లతో మంజూరు కాగా, త్వరలో పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలియజేశారు.ముందుగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు ఆవుల శీను, ఆవుల సుబ్బారావు,పోలుగంగు కృష్ణ, గొల్లపోలు హరిప్రసాద్, అట్ల కోటయ్య, చేపల రమణయ్య, ఆవుల సుబ్బయ్య మిరియం మురళి, జడ శ్రీను, గద్దగుంట శ్రీను, పెద్దబాబు, చిత్తారి మల్లికార్జున, మేకల మాల్యాద్రి, కాకు నాగేశ్వరరావు, పాలకీర్తి శంకర్, పాలకీర్తి బ్రహ్మయ్య సచివాలయ సిబ్బంది మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కందుకూరు నియోజకవర్గ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, :గత ఏడాది మొత్తం మధుర స్మృతులతో గడిచిపోయింది. బాధలు, ఆనందాలు, కష్టాలు, కన్నీళ్లు... అన్నీ తీపి గుర్తులే. వాటిని కాలం నేర్పిన పాఠాలు, అనుభవాలుగా భావించండి. ఆ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, కొత్త ఏడాదిలోకి అడుగుపెడదామని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.మీ ఆశలు, ఆశయాలన్నీ 2026 నూతన సంవత్సరంలో నెరవేరాలని ఆకాంక్షిస్తున్నాను. మీరు చేపట్టే ప్రతి పని విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు.

## టైక్వాండో పోటీల్లో అండర్ 17 లో గోల్డ్ మెడల్ సాధించిన గుడ్లూరు హైస్కూల్ విద్యార్థి

గుడ్లూరు, :డిసెంబర్ 29వ తేదీన విజయవాడలో జరిగిన జాతీయ టైక్వాండో పోటీలలో అండర్ 17 విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడ్లూరు నందు 9వ తరగతి చదువుతున్న అఖిలగుంట అభిషేక్ జగన్ అను విద్యార్థి ఆంధ్రప్రదేశ్ తరుపున జట్టు విభాగంలో సిల్వర్ మెడల్ మరియు వ్యక్తిగత విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. ఇంతకుముందు కూడా ఈ విద్యార్థి వివిధ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో పథకాలు సాధించాడు. జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించడం పట్ల పాఠశాల



ప్రధానోపాధ్యాయుడు పి.వి .రామ్మోహన్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని మరియు తల్లిదండ్రులని అభినందించారు. ప్రోత్సహించిన తండ్రి ప్రేమయ్యను, వ్యాయామ ఉపాధ్యాయుడు జి మాల్యాద్రిని ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ విద్యార్థి మరిన్ని పోటీలలో పాల్గొని విజయం సాధించి పాఠశాలకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

## గాధంశెట్టి నివాసంలో డా.పాదర్తి జన్మదిన వేడుకలు

కావలి, ;ఆర్యవైశ్య ప్రముఖులు,నిగర్వి,అందరివాడు,ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మాజీ డైరెక్టర్,నవ్వుల రారాజు,నందిఅవార్డు గ్రహీత, గాంధీవిగ్రహస్థాపకులు,స్నేహశీలి,వాసవి క్లబ్ డిస్టిక్ ఆఫీసర్, మిత్రులు“డా.పాదర్తినాగరాజు“ శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గాదంశెట్టి వేణుగోపాల్,సువర్ణ హోమ్ నీడ్స్ శ్రీనివాసులు ,పెసల పవన్ కుమార్, పెట్టి గాని రమేష్, రాజా సుబ్బారావు,మరియు తిరివీది ప్రసాద్, నూనె శ్రీనివాసులు.మరియు ఆలయ ప్రాంగణంలో పాదర్తి కి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





## అంక భూపాలపురంలో ఎన్టీఆర్ భరోసా ముందస్తు పింఛన్లను టిడిపి నాయకులు

వలేటివారిపాలెం మండలంలో అంక భూపాల పురంపేదల పాలిట వరంగా మారిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కార్యక్రమం కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరు నాగేశ్వరావు ఆదేశాల మేరకు పాల్గొన్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మోహన్ కుమార్ గంగాడి రవి పెగడ మల్లికార్జున మీసాల మల్లికార్జున సచివాలయ సిబ్బంది అల్లా బాషా యువ నాయకులు పెగడ మోహన్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం ఒకే తాటి పైన నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు

## బీద రవిచంద్రకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





కందుకూరు, :తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమితులైన బీద రవిచంద్రని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా, రవిచంద్రని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చేజర్ల వెంకటేశ్వరరెడ్డిని కూడా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన సంవత్సరంలో ప్రజలకు మంచి జరగాలి!



సింగరాయకొండ, నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్“ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రజలకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలు మంచి ఆలోచనలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాలలో పెద్ద పండుగగా జరుపుకునే సంక్రాంతి రోజున ప్రతి ఒక్కరు సిరి సంపదలతో కుటుంబాలతో కలిసి జరుపుకోవాలని అన్నారు.

## కావలి నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సరం

### - ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



కావలి: :నూతన ఆంగ్ల సంవత్సరం 2026 ప్రతి ఒక్కరి జీవితంలో సరికొత్త వెలుగులు నింపాలని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆకాంక్షించారు.గురువారం ఆంగ్ల సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకుని కావలి నియోజకవర్గ ప్రజలకు ఆయన హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.గత ఏడాది చేదు అనుభవాలు, బాధాకరమైన జ్ఞాపకాలు మరిచిపోయి, ఈ నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి కొత్త ఆశలు, కొత్త విజయాలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. భగవంతుడి నిండు ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, గతాన్ని తలచి చింతించకుండా నూతన అవకాశాలను ధైర్యంగా అందిపుచ్చుకోవాలని సూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ,మంత్రి యువ నేత నారా లోకేష్ బాబు సారథ్యంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం 2026 సంవత్సరంలో ప్రజలకు మరింత మేలు చేకూర్చే దిశగా పనిచేస్తోందన్నారు.ప్రజల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా పాలన సాగుతోందని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల పూర్తి మద్దతు ఉందన్నారు. కొత్త ఆశయాలతో, కొత్త సంకల్పాలతో ప్రజా జీవితం మరింత ఆకర్షణీయంగా,సంతోషంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆకాంక్షించారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కార్యక్రమంలో టిడిపి నాయకులు

వలేటివారిపాలెం మండలంలోఅంక భూపాలపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను డిసెంబర్ 31 ఇవ్వటం జరిగింది జనవరి ఒకటో తారీకు సెలవు కాబట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 31 తారీకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బక్క ముంతల మాల్యాద్రి పంది లక్ష్మీనారాయణ మారుతి బత్తుల సైదులు సచివాలయం సిబ్బంది బాలాజీ పింఛన్లను కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది నూతన సంవత్సర శుభాకాంక్షలు

